# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 12 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4


## గ్రూప్-2 ఫలితాలు విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. జనరల్ ర్యాంకుతో పాటు ఫైనల్ కీని విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ఈ ఫలితాల్లో అబ్బాయిలు సత్తా చాటారు. టాప్ టెన్ ర్యాంకులతో పాటు 31వ ర్యాంకు వరకు పురుష అభ్యర్థులే ఉన్నారు. లక్కిరెడ్డి వినిషా రెడ్డికి 32వ ర్యాంకు వరించింది. వినిషారెడ్డికి 408 మార్కులు వచ్చాయి. అభ్యర్థుల మార్కులతో కూడిన జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో గ్రూప్ 2 ఓఎంఆర్ షీట్లు ఉంచింది. గ్రూప్-2 టాపరు అత్యధికంగా 447.088 మార్కులు వచ్చినట్లు కమిషన్ వెల్లడించింది. టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం. ఈ పరీక్ష కోసం 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు సగం మంది మాత్రమే హాజరు అయ్యారు. గ్రూప్ 2 పరీక్ష 2లక్షల 49,963 మంది అభ్యర్థులు రాశారు. ఇందులో 2 లక్షల 36,649 మంది అభ్యర్థుల ర్యాకింగ్ లిస్టు విడుదల చేశారు.

# నేటి నుంచి సభా సమరం



- ఉదయం 11 గంటలకు ప్రారంభం
- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. గత 14 నెలల్లో సంక్షేమం, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనుంది. అనంతరం సమా. వేశాల ఎజెండా ఖరారుకు బీఏసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో' అసెంబ్లీ ఎన్ని రోజులు, ప్రభుత్వం సాధించిన ప్రగతి. అందిస్తున్న ఏ అంశాలపై చర్చించనున్నారోఖరారు చేయనున్నారు.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై గురువారం ఉదయసభల్లో వేర్వేరుగా చర్చించి ఆయనకు ధన్యవాదాలు తెలుపు తీర్మానం చేస్తారు. ఈనెల 17, 18 తేదీల్లో జీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ తీర్మానం చేయనున్నారు. ఈనెల 19న బడ్జెట్ ప్రవేశపెట్టి అవకాశం ఉందని సమాచారం ఈ నెలాఖరు వరకు సభ జరిగి అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా బడ్జెట్తోపాటుగా ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం అమలుచేస్తూ తీర్మాణమే ప్రధానంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### హాజరు కానున్న కేసీఆర్...!

అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకానున్నారు. తాను సమావేలా లకు వస్తానని ఆయనే స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుత సమావేశాలు ఆసక్తికరం గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రైతులు, నిరుద్యో గుల సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇలా పలు ప్రధానమైన అంశాలు చర్చకు రానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు ఎలాంటి ఆటంకాలు కలగకుం దా సమావేశాలు జరిగే విధంగా బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి వ్యతి దేకంగా అసెంబ్లీ వద్ద నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించే అవకాశం ఉందన్నలు టలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రజ్యాసతినీడుల కు నిరసన సెగ తగలకుండా అసెంబ్లీ సమండలి పరిసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఏ అధికార కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎ.ఎస్ సంభవం పార్టీలు వ్యూహాలు రచిస్తున్నా యి. ఈ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో అందరి దృష్టి ఆయనపై ఉంది మరోవైపు 14 నెలల కాంగ్రెస్ పాలనే లక్ష్యంగా బీజేపీ. బీఆర్ఎ నీ పార్టీలు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న క్రమంలో ఆయా పార్టీలకు గట్టి కౌంటర్లా లని అధికార పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకున్నది. ప్రధానంగా 14 నెలల తమ పాలనపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేసేవిమర్శలను సమర్ధనం తంగా తిప్పికొట్టాలని సీఎం. డిప్యూటీ సీఎం ఆపార్టీ సభ్యులకు కీలక సూచనలు చేశారు. సమావేశాలకు నాలుగు రోజుల ముందు రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, పనులు దక్కించుకునేందుకు అధికార పార్టీ అఖిల పక్షం భేటీ నిర్వహించింది. కానీ సమావేశానికి ఆర్ఎస్ రాజ్యసభ బీజేపీ లోక్ సభవింపీలు డుమ్మాకొట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం ఏకం కావాలని పార్లమెంట్ లో రాష్ట్రానికి రావాల్చి నిదులపై ప్రశ్నించాలని డిప్యూటీ సిఎంసూచించారు ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన ఆర్ఆర్ఆర్ నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంట్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్రానికి నివేదించాలని అధికార పార్టీ భావిస్తున్నది.

# 15 నుంచి రాజీవ్ యువ వికాసం

- మార్చి 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 6 నుంచి పరిశీలన, లబ్దిదారుల ఎంపిక
- ఎంపిక చేసిన వారికి జూన్ 2న మంజూరు పత్రాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువ వికాసాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదనీ, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్దిదారుడికి రూ.3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ పథకం కొరకు ఆన్‌లైన్‌లో ఏప్రిల్5 వరకు దరఖాస్తు చేసుకోవా లని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్దిదారుల ఎంపిక జరుగు తుందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని వివరించారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు.

### చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి రూ.540 కోట్లు

చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం రూ.540 కోట్లు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసీ రివర్‌ను ఆనుకుని ఉందని మూసి పునర్జీవమైన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారాన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, అదేవిధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం వెల్లడించారు. హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు నిందలను తిప్పికొట్టాలి



- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి
- రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరతపై అసెంబ్లీలో, మండలిలో పోరాడాలి
- బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ శాసన సభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి సభకు హాజరుకావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు.. ఎండిన పంటలు, అందని కరెంట్, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరతపై అసెంబ్లీలో, మండలిలో పోరాడాలని పిలుపునిచ్చారు.

"బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డీఏ, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ, మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విడుదలపై, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలపై పోరాడాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం, చేపల పంపిణీ సమగ్ర అమలుకు సంబంధించి అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి" అని అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు

అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ప్రజల పక్షంగా గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సభల్లో ప్రజా సమస్యలపై మరింత ప్రతిభావంతంగా పోరాడేందుకు సభ్యులను సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ తెలిపారు.బీఆర్ఎస్ అధినేత అధ్యక్షతన జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా శాసనసభ, శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌లో రైలు హైజాక్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో మంగళవారం దాదాపు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్యాసింజర్ రైలును వేర్పాటువాద ఉగ్రవాదులు హైజాక్ చేశారు. పాక్ నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా నుంచి నుంచి ఖైబర్ పంఖ్తుఖ్వాలోని పెషావర్‌కు వెళ్తున్న రైలుపై కాల్పులు జరిపి.. రైలును ఉగ్రవాదులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో పాటు పలువురు భద్రతా సంస్థలకు చెందిన వారిని బంధీలుగా తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇందులో పాకిస్తాన్ సైనికులు, పోలీసులు, యాంటీ-టెర్రరిజం, ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్‌కి చెందిన సిబ్బంది ఉన్నారు. ఆరుగురు సైనిక సిబ్బందిని హతమార్చినట్లు తెలుస్తున్నది.వీరంతా సెలవులపై పంజాబ్‌కు ప్రయాణిస్తున్న సమయంలో వారిని బంధీలుగా చేసుకుంటున్నట్లు నివేదిక పేర్కొంది. ఈ ఘటన నేపథ్యంలో బలూచిస్తాన్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. పాకిస్తాన్ మీడియా ప్రకారం.. కొంత మంది సాయుధ వ్యక్తులు క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను పెహ్రో కున్రి -గడ్లార్ మధ్య సొరంగం సమీపంలో నిలిపివేశారు. తొమ్మిది కోచ్‌ల రైలులో 400 మంది ప్రయాణికులు ఉన్నారు. రైలు హైజాక్ గురించి సమాచారం అందుకున్న తర్వాత బలూచిస్తాన్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. సీబీ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితి విధించినట్లు బలూచిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపారు.అంబులెన్స్‌లు, భద్రతా దళాలు సంఘటనా స్థలానికి బయలుదేరాయి. రైల్వేలు కూడా సహాయక చర్యలను ప్రారంభించాయని షాహిద్ రింద్ పేర్కొన్నారు. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం డిమాండ్ చేస్తున్నది. పాకిస్తాన్‌తో పాటు చైనాపై దాడులకు పాల్పడనున్నట్లు ప్రకటించింది. ఇందు కోసం బలూచ్ నేషనల్ ఆర్మీ అనే ఏకీకృత సంస్థను ప్రకటించిన కొద్దిరోజులకే.. రైలు హైజాక్ ఘటన చోటు చేసుకుంది. గత కొన్నేళ్లుగా తిరుగుబాటుతో బలూచిస్తాన్‌లో ఉగ్రవాద దాడులు జరిగాయి. మార్చి 5న ఖుజ్దార్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.



# జమిలిపై సూచనలకు వెబ్‌సైట్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

'ఒక దేశం ఒకే ఎన్నిక' బిల్లులను పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ ఈ అంశంపై దేశవ్యాప్తంగా సూచనలను ఆహ్వానించేందుకుఒక వెబ్‌సైట్‌ను త్వరలో ప్రారంభించనున్నది. కమిటీ పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నదని, జమిలి ఎన్నికల అంశంపై తమ అభిప్రాయాలు పంచుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ దక్కేలా చూడాలని ఆశిస్తున్నదని రాజ్యాంగ (129 సవరణ) బిల్లు 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు 2024పై సంయుక్త కమిటీ చైర్మన్, బిజెపి నేత పిపి చౌదరి తెలియజేశారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, రాజ్యసభ సభ్యుడు రంజన్ గొగోయ్, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రాజేంద్ర మీనన్ అభిప్రాయాలను కూడా కమిటీ విన్నది. వెబ్‌సైట్ గురించి కమిటీ సభ్యులకు వివరించినట్లు, జమిలి ఎన్నికలై దేశవ్యాప్తంగా వినతిపత్రాలను ఆహ్వానిస్తూ ఒక వాణిజ్య ప్రకటనను కూడా కమిటీ జారీ చేయనున్నట్లు చౌదరి తెలిపారు. 1952 నుంచి 1967 వరకు దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించారని, 1967లో ఆ వలయానికి అంతరాయం వాటిల్లిందని ఆయన తెలిపారు. జమిలి ఎన్నికల పునరుద్ధరణ కోసం 1980 దశకం నుంచి వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నాయని చౌదరి తెలియజేశారు.

# రాష్ట్రాలపై ఎన్‌ఈపీని రుద్దుతున్నారు



- రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)ని రాష్ట్రాలపై ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్నదని, వాటి స్వయంప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నదని మంగళవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. విద్యా మంత్రిత్వశాఖ పని తీరుపై చర్చలో రితబ్రత బెనర్జీ (టిఎంసి), కనిమోళి, ఎన్‌విఎన్ సోము (డిఎంకె) పాల్గొంటూ, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, తమిళనాడులో విద్యా కార్యక్రమాలకు ఉద్దేశించిన నిధులను కేంద్రం నిలిపివేస్తున్నదని ఆరోపించారు. 'రాష్ట్ర ప్రభుత్వాలను ఏమాత్రం సంప్రదించకుండా ఎన్ఇపిని రాష్ట్రాలపై రుద్దారు' అని బెనర్జీ విమర్శించారు. అంతర్ విభాగ, బహుళ విభాగ వ్యవస్థతో నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేషన్ కోర్సును పశ్చిమ బెంగాల్ నిలిపివేయవలసి వచ్చిందని ఆయన తెలిపారు.

ఎన్ఇపి 2020పై ప్రభుత్వాన్ని బెనర్జీ తూర్పారపడుతూ, సునిశిత ఆలోచన, వైజ్ఞానిక దృక్పథం, రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడం గురించి ప్రభుత్వం మాట్లాడుతుంటుందని, కానీ డార్విన్ పరిణామ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం వంటి సైన్స్‌కు ప్రాథమికమైన అంశాలకు స్వస్తి పలికిందని ఆక్షేపించారు. 'దేశవ్యాప్తంగా వేలాది మంది శాస్త్రవేత్తలు నిరసించినప్పటికీ వాటిని తొలగించారు' అని ఆయన విమర్శించారు. ఎన్‌సిఇఆర్‌టి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. యుపి ప్రభుత్వం సిలబస్‌ను సవరించిందని, ఆ సవరణలో రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సిలబస్‌లో నుంచి మినహాయించిందని కూడా బెనర్జీ తెలిపారు. 'ఎన్నికైన ప్రభుత్వానికి ఆ పని చేసే హక్కు ఉంది. అది వారి విచక్షణాధికారం. రవీంద్రనాథ్ ఠాగూర్ స్థానంలో రామ్‌దేవ్‌ను తీసుకురావచ్చునని వారు బహుశా భావించి ఉంటారు' అని బెనర్జీ అన్నారు.

కనిమోళి, సోము చర్చలో పాల్గొంటూ, భారత్‌లో విఖ్యాత విద్యా శాఖ మంత్రులు ఎందరో ఉన్నారని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యా మంత్రిత్వశాఖ సవాళ్లను, ముఖ్యంగా 'నిర్హేతుక విధాన నిర్ణయాలను' ఎదుర్కొన్నదని వ్యాఖ్యానించారు. 'ఆయన సారథ్యంలో రాష్ట్ర స్వయంప్రతిపత్తిని ఉల్లంఘిస్తున్నారు, నిర్ధారిత ఫెడరల్ సూత్రాల నుంచి మళ్లుతున్నారు, అభివృద్ధి, సమ్మిళిత పాలన వ్యవస్థను చిన్నచూపు చూస్తున్నారు' అని వారు ఆరోపించారు. 201416 దరిమిలా 'కేంద్రీకరణ, పాఠ్యాంశాల మార్పులు' జరుగుతున్నాయని, 201619 దరిమిలా 'రాష్ట్ర ప్రతిపత్తిని కించపరుస్తూ' నీట్‌ను అమలు పరుస్తున్నారని సోము ఆరోపించారు. సంజయ్ సింగ్ (ఆప్) చర్చలో పాల్గొంటూ, దేశంలో పాఠశాలల్లో మధ్యలో చదువులు మానివేస్తున్నవారి సంఖ్య అధికంగా ఉంటుండడం ఆందోళనకరమని అన్నారు. వైసిపి ఎంపి జి బాబూరావు, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా కూడా చర్చలో పాల్గొన్నారు.

# రెండు నెలల్లో ఆర్ఆర్ఆర్‌కు అనుమతులు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**



రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కొత్త డిల్లీలో నేడు గడ్కరీతో మంత్రి భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి-భువనగిరి-చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. దాదాపు 95 శాతం భూసేకరణ కూడా పూర్తయిందని, రూ. 1000 కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారని తెలిపారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ ఆదేశించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతోందని, దీంతో గుడిమల్కాపూర్ నుంచి విజయవాడకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులకు గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

# ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

- 15 నుంచి ఒంటిపూట బడులు.

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవుల తేదీను ప్రకటించింది.. ఈ విద్యా సంవత్సరంలో ఆఖరు రోజు ఏప్రిల్ 23 గా నిర్ణయించింది. ఏప్రిల్ 24 నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులని పేర్కొంది.. 23 లోగా అన్ని తరగతుల వార్షిక పరీక్షలు పూర్తి చేయాలని విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. తిరిగి జూన్ మొదటి వారంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఇక ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది సర్కార్. టైమింగ్స్ కూడా ప్రకటించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని స్పష్టం చేసింది ప్రభుత్వం. కాగా, ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అవి పూర్తి అయిన తర్వాత టెన్త్ పరీక్షలు కొనసాగనున్నాయి.టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి

# మాది ఫామ్‌హౌస్‌లో పడుకునే ప్రభుత్వం కాదు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**బలగం టీవి, ఖమ్మం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా మాది ఫామ్‌హౌస్‌లో పడుకునే ప్రభుత్వం కాదని.. ప్రజా ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని పుణ్యపురం గ్రామంలో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఫైర్ అయ్యారు.



బీఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. అప్పులు తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. 56 నియోజకవర్గాలలో రెండు కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు. ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంపై ఉందని చెప్పారు. ఇసుక తరలింపుపై అభ్యంతరాలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు సూచించారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మాణం చేయలేదని.. ఎక్కడ చూసినా మొండి గోడలు, అసంపూర్తి నిర్మాణాలేనని విమర్శించారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గర్వంగా చెప్పారు.

# నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి




**బలగం టీవి, హైదరాబాద్**

**● కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్**

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.



## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోడీ

**బలగం టీవి, హైదరాబాద్**

మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర జలాన్ని అందించారు. నరేంద్ర మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవిత్ర జలంతో పాటు పలు బహుమతులను అందజేశారు. అనంతరం మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అంతకుముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గోలంతో నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్ గోలం పేరు మీద ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను వారు సందర్శించారు. ఇరువురు ప్రధానులు గార్డెన్‌లో చెరొక మొక్క నాటారు. అమ్మ పేరిట మొక్క నాటినట్లు నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## కేసీఆర్ పై స్పీకర్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ నేతలు మంగళవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ వేతనం నిలిపివేయాలని ప్రతిపక్ష నేతగా జీత భత్యాలు పొందుతూ కేసీఆర్ శాసన సభకు రావడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్రజల అభ్యున్నతి కోసం విధులను శ్రద్ధగా నిర్వహిస్తారని తెలంగాణ ప్రజలమైన తమ పన్నులతో ప్రతిపక్ష నాయకుడితో సహా ఎన్నికైన ప్రజాప్రతినిధుల జీతభత్యాలు చెల్లింపులు చేస్తారని, కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని పేర్కొన్నారు. తద్వారా ప్రతిపక్ష నేతలుగా తన బాధ్యతలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడి హోదా ప్రభుత్వ విధానాలకు జవాబుదారీతనం, నిర్మాణాత్మక విమర్శలు, ప్రత్యామ్నాయ పరిష్కారాలకు కీలకం అన్నారు. కేసీఆర్ సభకు రాకుండా చర్చల్లో పాల్గొనకుండా తనకు అప్పగించిన ఈ ముఖ్యమైన పాత్రను విస్మరించడం ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. అందువల్ల కేసీఆర్ తన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించేవరకు ఆయన జీతభత్యాల విషయంలో స్పీకర్ పునరాలోచన చేయాలని కోరారు.



## పసుపు రైతుల ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా..

**● ఎమ్మెల్సీ కవిత**

**బలగం టీవి, హైదరాబాద్**

నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఎన్నో మాయ మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి మాత్రం ముందుకు రావడం లేదు. క్వింటాలు పసుపుకు రూ. 15 వేల మేర మద్దతు ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది? అని నిలదీశారు. పసుపుకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణం. ఇది రైతులను నయవంచన, మోసం చేయడమే అని ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదు. పసుపుకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఇచ్చిన హామీ ఏమైంది..? తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రైతులకు అవకాశం

**బలగం టీవి, న్యూఢిల్లీ**

అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద వార్షికంగా రూ. 6000 నగదు ప్రయోజనాన్ని అందించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు. ఇప్పటికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో చేరని రైతులను కూడా దీనిలో చేర్చబోతున్నారు. ఈ పథకంలో చేరేందుకు అ ర్హులైన రైతులందరిని గుర్తించి కేంద్రానికి సహకరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరా రు. 'ఒకవేళ ఎవరైనా చేరనట్లయితే వారిని పి ఎం కిసాన్ నిధిలో చేర్చడానికి మాకు సహకరించండి. అలాంటి రైతులకు గత వాయిదాలు అ oదేలా చూస్తాం' అని చౌహాన్ ప్రశ్నోత్తర సమమయంలో తెలిపారు. అర్హులయిన రైతులందరూ పిఎంకిసాన్ పోర్టల్‌కు వెళ్లి తమను తా ము రిజిష్టర్ చేయించుకోవాలని, ఈకెవైసి చే యించుకోవాలని ఆయన కోరారు. రూ. 2000 చొప్పున మూడు వాయిదాలు రైతు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తామని కూడా ఆయన వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రధాని కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని తమిళనాడుకు సంబంధించిన ఓ ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు. ' వ్యవసాయ మంత్రిత్వ శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ విషయమై నేను రెండుసార్లు తమిళనాడుకు వెళ్లాను.

కానీ అక్కడ ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వచ్చి నన్ను కలువలేదు' అన్నారు. 'తమిళనాడు ప్రజలను గౌరవిస్తాం. వారికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాం. 2018 డిసెంబర్ 1 నుంచి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పనిచేస్తోంది. ఈ పథకం కింద భూకమతాలు ఉన్న కుటుంబాలకు సంవత్సరానికి మూడు వాయిదాల్లో మొత్తం రూ. 6000 చెల్లిస్తాం' అని తెలిపారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియాపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

**బలగం టీవి, హైదరాబాద్**



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నా రాజకీయ భవిష్యత్‌పై గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆర్ఎస్పీ హెచ్చరించారు. నేను రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో, ఏ వర్గాల భవిష్యత్ కోసం పనిచేయాల్నో నాకు క్లారిటీ ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీ లాగా పదవులకోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి నాకు లేదు. అన్ని పైసలు కూడా నా దగ్గర లేవు. తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తికి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ సరైన వేదిక అని బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సాహంతో తెలంగాణ 2.0ను ఎలా సృష్టించాలన్న పనిలో బిజీగా ఉన్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



## విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం

**● మంత్రి శ్రీధర్‌బాబు**

**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్ధే లక్ష్యమని, మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్‌ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లలో రూ. 42 కోట్లతో పలు అభివద్ధి పనులకు మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.

ఉప్పల్‌తో పాటు రాష్ట్రమంతా అభివద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణానికి తోడు అభివద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గోదావరి, కష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టీడీఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అయితే టీడీఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా గ్రేటర్ హైదరాబాద్‌ను అభివద్ధి చేసేందుకు కషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణి, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కరెంట్ సమస్యతో ఎండుతున్న పంటలు



- ఆందోళనలో రైతన్నలు
- అదనపు ట్రాన్స్‌ఫారం బిగించాలని సెస్ ఏ.ఈకి వినతి పత్రం

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో కరెంటు సరిపోక కరెంటు లో ఓల్టేజితో మోటార్లు కాలిపోయి, చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. లో వోల్టేజ్ తో మోటర్లు కాలిపోతున్నాయని, మరొక ట్రాన్సార్మర్ ఏర్పాటు చేయాలని గత నెలలో బోయినిపల్లి ఏ.ఈకి రైతులు ఫిర్యాదు చేసి నెల కావస్తున్నా కూడా ఏర్పాటు చేయకపోవడంతో పోలాలతో పాటు మొక్కజొన్న మరియు ఇతర పంటలు ఎండుతున్న కూడా సెస్ అధికారులు పట్టించుకోకపోవడంపై రైతులు అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట పొలాలు ఎండకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తాం**

ప్రస్తుతం పంటలు ఎండిపోకుండా ఉండడానికి రెండు రోజులలో అదనపు ట్రాన్సారం ఏర్పాటు చేస్తాం. రైతులు ఐధైర్య పడవద్దు. శాశ్వత పరిష్కారానికి స్థలం ఏర్పాటు చేశాం. వేసవి పంట అవగానే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తాం.

**- మండల సెస్ ఏఈ ప్రశాంత్**

ప్రమాదవశాత్తు లిఫ్ట్‌లో పడి..

# కమాండెంట్ గంగారాం మృతి..






**బలగం టీవీ , సిరిసిల్ల**

ప్రమాదవశాత్తు లిఫ్ట్‌లోపడి 17వ బెటాలియన్ కమాండెంట్ మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో చోటుచేసుకున్నది. కమాండెంట్ గంగారాం ఇటీవలే 17వ బెటాలియన్ కమాండెంట్ గా బదిలీపై వచ్చారు.గంగారాం గతంలో రాష్ట్ర సచివాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా పని చేశారు.సోమవారం సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్రెడ్డి కుటుంబీకులు మరణించగా కమాండెంట్ తోట గంగారాం వారిని పరామర్శించేందుకు వెళ్లారు. అపార్ట్మెంట్ లో లిఫ్ట్ రాకముందే గేటు తీసి ముందుకు వెళ్లడంతో మూడో ఫ్లోర్ నుంచి మొదటి ఫ్లోర్లో ఉన్న లిఫ్ట్ లో పడిపోయాడు. వెంటనే అతడిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా గంగారాం అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారాం సిరిసిల్ల 17వ బెటాలియన్ కమాండెంట్ గా మూడు నెలల కిందటే బాధ్యతలు స్వీకరించారు.

**కమాండెంట్ మృతిపట్ల కేటీఆర్ సంతాపం...**

తెలంగాణ సచివాలయ మాజీ సీఎస్ఓ, సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖ కు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం ప్రమాదవశాత్తు జరిగిన లిఫ్ట ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**నివాళులర్పించిన కలెక్టర్..**



ప్రమాదవశాత్తు మరణించిన 17 వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం పార్థివదేహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎ ఎస్పీ చంద్రయ్య, డీస్పీ చంద్రశేఖరరెడ్డి, 1 వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కామండెంట్ జమీల్ ఫాష,17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్ మరియు బెటాలియన్ అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించినారు.

**నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు..**

బెటాలియన్ కమాండెటో తోట గంగారాం పార్థివదేహానికి బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న , సిరిసిల్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని చదువులో రాణించాలి



**-విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ , సిరిసిల్ల**

ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కలెక్టర్ కంటి అద్దాలను అందజేశారు. తదనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.



# దీక్ష చేస్తున్న రైతులకు బీజేపీ మద్దతు

**బలగం టీవీ,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో 11/6 కెనాల్ పనుల నిమిత్తం రైతులు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కెనాల్ పనులకు సంబంధించి ఫైనాన్షియల్ క్లియరెన్స్ త్వరగా చేసి పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికార పార్టీ పైన ఉందని పేర్కొన్నారు. పనులు పూర్తి చేయని పక్షంలో ఉద్యమం ఇంకా ఉదృతం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన కచ్చితంగా పోరాడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇటికాల రాజు నాగుల శ్రీనివాస్ సిలువేరు ప్రశాంత్ అమ్ముల అశోక్, దండ వేణి రజనీకాంత్, తుమ్మనపల్లి కమలాకర్ మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగింది

**-అమృత**

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై అమృత స్పందించారు.ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. ఈ కేసులో న్యాయం జరిగిందని, పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో అయినా తగ్గుముఖం పడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.తన నిరీక్షణ ముగిసిందని, న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని రాసుకొచ్చారు. తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మీడియా సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

తన బిడ్డ పెద్దవాడవుతున్నాడని, తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అలాగే అతని భవిష్యత్తును కాపాడుకోవడానికి నేను మీడియా ముందు కనిపించలేనన్నారు. తాను ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించలేనని తెలిపారు. దయచేసి మా శ్రేయోభిలాషులందరూ తమ గోప్యతను అర్థం చేసుకొని గౌరవించాలని అభ్యర్థిస్తున్నానని ఆమె రాసుకొచ్చారు.



# వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు అగ్గి తెగులు నివారణ చర్యలు.. అవగాహన సదస్సు

**రైతుల పంట పొలాలను సందర్శించిన జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్తలు**

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామములోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను పరిశీలించి జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారిని ప్రణీత రైతులకు తగు సూచనలు చేశారు. కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి,శాస్త్రవేత్త డా.ఎం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారిని ప్రణీత మట్లాడుతూ: యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు మరియు అగ్గి తెగులు లక్షణాలను కూడా గమనించడం అయినది. వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు నివారణకు 60 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందుని లేదా 400 గ్రాముల కార్టప్ హైడ్రోక్లోరైడ్ మందుని లేదా 120 మి.లీ. ఐసోసైక్లోసీరమ్ మందుని ఒక ఎకర పొలానికి పిచికారి చేయాలి. అలాగే అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలి. తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి. లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలి. ఒకవేళ అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నచో టెబుకోనజోల్ం ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాముల లేదా పికాక్సీ స్ట్రోబిన్ం ట్రై సైక్లోజల్ 400 మి.లీ మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్ 200 మి.లీ మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలి. ఈ క్షేత్ర సందర్శనలో రైతులు పాల్గొన్నారు.




## డబ్ల్యూఎఫ్ఐపై సస్పెన్షన్ ఎత్తివేత

**బలగం టీవీ, హైదరాబాద్**

కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు, అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది.కాగా, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అండర్-15, అండర్-20 జాతీయ పోటీలను ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రెజ్లర్లు పోటీలకు సిద్ధమయ్యేందుకు సమయం ఇవ్వకుండా ప్రకటన వెలువరించిన కారణంగా కొత్త కార్యవర్గంపై వేటు వేసింది. క్రీడా శాఖ విధివిధానాలను అమలు చేయలేదనే కారణంతో తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని 2023, డిసెంబర్ 24న క్రీడా శాఖ వెల్లడించింది. అయితే, ప్రస్తుతం దిద్దిబాటు చర్యలు తీసుకున్న కారణంగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు షాక్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఐపిఎల్-2025 ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభంకానుంది. అయితే ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు షాక్ తగిలింది. ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం కారణంగా జట్టుకు దూరం అయ్యాడు. మయాంక్‌ను రూ.11 కోట్లు పెట్టి రిటైన్ చేసుకుంది. కానీ, ఇప్పుడు గాయం కారణంగా సిరీస్ సగం సిరీస్‌కి దూరం కానున్నాడు. ప్రస్తుతం మయాంక్ బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ రీహబిటేషన సెంటర్‌లో ఉన్నాడు. మయాంక్ గత సీజన్‌లో దీంతో జట్టుకు మయాంకు దూరం కావడం ఆ జట్టుకు ఫస్టాఫ్‌లో పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి.




## బాహుబలి-2 రికార్డును క్రాస్ చేసిన 'ఛావా'

**బలగం టీవీ, హైదరాబాద్**

ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'ఛావా' బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన ఈ చారిత్రక చిత్రం విమర్శలకు ప్రశంసలను దక్కించుకుని, రికార్డుల మోత మోగిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ తనయుడు 'శంభాజీ మహరాజ్' పాత్రలో జీవించాడు. కాగా, 'ఛావా' చిత్రం తాజాగా బాహుబలి-2 రికార్డును దాటేసింది. రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన బాహుబలి-2 సినిమా బాలీవుడ్ లో రూ.510 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడా కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. కేవలం 25 రోజుల్లోనే రూ.516 కోట్లు వసూలు చేసింది. ఓవరాల్ గా బాలీవుడ్ లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో 'ఛావా' 6వ స్థానంలో ఉంది. 'ఛావా' చిత్రం ఫిబ్రవరి 14న రిలీజైంది.

# గద్దర్ అవార్డులకు నోటిఫికేషన్..

**బలగం టీవీ, హైదరాబాద్**



గద్దర్ అవార్డులకు ఎంట్రీలు ఆహ్వానిస్తూ తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ సినిమా రంగానికి విశేష సేవలనందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు కూడా ఇవ్వాలని, ఇప్పటికే ప్రముఖ నటులు ఎం. ప్రభాకర్ రెడ్డి పేరుపై ఉన్న ప్రజాదరణ పొందిన చలన చిత్రానికి అవార్డును కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటి వారంలో నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2023 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది.

ఈ వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు.




## 'సికిందర్' నుంచి 'భం భం భోలే' విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**

సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్ . ఈ సినిమాకు తమిళ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కాజల్ అగర్వాల్, రష్మిక మందన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. తాజాగా మూవీ నుంచి హెూలీ పండుగ కానుకగా భం భం భోలే వీడియో సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. సల్మాన్ ఖాన్ తన స్టెప్పులతో అలరించగా.. ఈ సాంగ్‌లో రష్మికతో పాటు కాజల్ అగర్వాల్ తళుకున్న మెరిశారు. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.

## 'దిల్ రూబా'కు యూ/ఏ సర్టిఫికెట్

**బలగం టీవీ, హైదరాబాద్**




కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ మూవీ 'దిల్ రూబా' మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు విశ్వ కరుణ్ డైరెక్ట్ చేసిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మూవీలో అందాల భామ రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని.. ముఖ్యంగా యూత్‌కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. ఈ సినిమాలో ప్రేమికులను చూపించే విధానం ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తుం డగా రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## ఎన్టీఆర్ లుక్ అదుర్స్

**బలగం టీవీ, హైదరాబాద్**



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వార్-2 మూవీతో పాటు ప్రశాంత్ నీల్ తో భారీ సినిమాను చేస్తున్నాడు. వార్-2 సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇంతలోనే హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో నెల రోజుల పాటు షూటింగ్ కు బ్రేక్ వేసినట్టు తెలుస్తోంది. ఈ గ్యాప్ లో ఎన్టీఆర్ కొత్త లుక్ ను ట్రై చేస్తున్నారు. తాజాగా ఆయన ఎయిర్ పోర్టు దగ్గర చాలా స్టైలిష్ లుక్ లో కనిపించారు. ఇది చూసి ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతున్నారు.లైట్ గా గడ్డం పెంచి, స్టైలిష్ హెయిర్ తో పాటు గాగుల్స్ పెట్టుకుని చాలా గ్లామరస్ గా కనిపిస్తున్నాడు జూనియర్. గతంలో కంటే ఈ లుక్ బాగా అట్రాక్టివ్ గా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్. ఈ లుక్ కచ్చితంగా ప్రశాంత్ నీల్ సినిమా కోసమే కావచ్చు అంటూ కామెంట్లు వస్తున్నాయి. ప్రశాంత్ సినిమాలో హీరోలు ఎంత స్టైలిష్ గా ఉంటారో.. అంతే వైల్డ్ గా కనిపిస్తారు.



## నా కెరీర్‌లో బెస్ట్ మూవీగా 'రాబిన్‌హుడ్' నిలుస్తుంది

- **నితిన్**

**బలగం టీవీ, హైదరాబాద్**

నితిన్ నటించిన తాజా మూవీ 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాను మార్చి 28న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేశారు. దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో ఈ సినిమా వస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. తాజాగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ ఇప్పటికే సినిమాను తాను చూశానని.. దర్శకుడు వెంకీ కుడుములతో పాటు తన కెరీర్‌లోనూ ఇది బెస్ట్ మూవీగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.